Regd No. N. 44
M. 3813

To Let

గోలకొండ పత్రిక

To Let

ప్రతిసోమ, గురువారములందు వెలువడు అర్థవార జాతీయ పత్రిక 103446

సంపుటము ౧౫ ● హైదరాబాదు దక్కన్ [illegible] స్వభాను మాఘ శు. ౧౦ [illegible] గురువారము ● సంచిక ౭౪

నిజముగా జర్మనులకు చాలకఠినకాలము

హిట్లరు తన ఉపన్యాసంలో ఒప్పుకొనెను

బ్రిటనుకు కమ్యూనిజం బెదరును పెట్టుట

హిట్లరు అధికారమునకు వచ్చిన దినముయొక్క ౧౧వ వార్షికోత్సవ సందర్భమున [illegible] హిట్లరు రేడియోలో ఉపన్యసించుచు జర్మనులిప్పుడు చాలకష్టములు సమనుభవించుచున్నట్లు ఒప్పుకొనెను. [illegible]

[illegible]

యూదులపై కసువుంటల

[illegible]

ఇండియా ప్రభుత్వపు ఆదాయముకంటె రూ ౧౧౨ కోట్లు ఎక్కువ ఖర్చు

[illegible]

పండిత్ నరేంద్రగారికి [illegible]

[illegible]

ఇండియాలో తమవర్తకపు వృద్ధికై అమెరికనుల కృషి

లండన్, జనవరి [illegible]

'గేట్ బ్రిటన్ అండు ఈస్టు' అను పత్రికయందు బొంబాయినుండి ఆంగ్లేయుడొకడు పంపిన లేఖయొకటి ప్రకటించబడినది. ఆ ఆంగ్లేయుడు భారతదేశమందు వర్తకములో అనేక సంవత్సరముల అనుభవము కలవాడు.

ఆ లేఖలో ఇట్లున్నది: "సరకులను తయారు చేయించు అమెరికనులు ఇక్కడ వర్తకమును [illegible]

[illegible]

ని. రా. ఆం. మహాసభ

స్థానికకమిటీల ఎన్నికలపురస్కరించి

[illegible]

బర్మాలో గతవారి విశేషాలు

[illegible]

లెనిన్గ్రాడు మాస్కోలమధ్య జర్మను సేనలకు రష్యనుల ఉచ్చు

రష్యా

లెనిన్గ్రాడును పడమట ఫిన్లండు సముద్రశాఖయొక్క దక్షిణతీరమువెంట [illegible]

[illegible]

ఇటలీ


[illegible]

త్రిలింగ

ఆరోగ్యబీడి

ఆనందమునిచ్చెడి ఆరోగ్యబీడీనే త్రాగండి

ఆరోగ్యబీడి అనగానే దానిసుగుణములు వేరే చెప్పవలసిన అవసరములేదు. [illegible] బీడీలు తయారు చేయుటలో [illegible] అమ్మకమునకు పంపబడుచున్నవి. ఈబీడీలు త్రాగువారికి అమిత ఆనందము [illegible] చెప్ప నక్కరలేదు. ఒకపర్యాయము త్రాగిచూచిన దాని సుగుణము అనవదము మీకే తెలియగలదు. హైదరాబాదుస్టేటులో విరివిగా సప్లయిచేయబడి అన్నిచోట్ల అమ్ముబడుచున్నవి.



మ ఘ.వ. నిజాం సర్కారువారిచే నెం. 279 క్రింద రిజిష్టరు చేయబడినది.

[illegible]

ఏజంట్లులేని ప్రతిదేశమునందును ఏజంట్లు కావలెను.

[illegible]

డి. చీఫ్ ఆర్గనైజరు

త్రిలింగఆరోగ్య బీడీకంపెనీ

కొత్తపల్లి — కరీంనగరు జిల్లా

ఏజంటు హైదరాబాదు, సికింద్రాబాదులకు

చుంచు సత్తయ్య

[illegible] హైదరాబాదు

సిద్దిపేట ఏజంట్లు. —

అల్లాజ్ పురి రఘూస్ సేట్

సిద్దిపేట

కరీంనగరం జిల్లాకు ఏజంటు

హాఫీజ్ నిసార్ అహమద్ సాహెబు

[illegible]

కరీంనగరం.

జనగాం, ఆలేరు, [illegible] ఏజంటు

బండారు ఆగయ్య ఆలేరు

గోలకొండ పత్రిక

స్వభాను సం|| మాఘ శు ౧౦ గురువారము

భారతదేశ జనసంఖ్య-అమెరికను భయము

అమెరికాలో గృహస్థులు 'లెక్కాపక్కా' లేకుండ సంతతిని కనకుండు ఆచారము నేర్పరచుటకై ఒక సమాజమున్నది. దానిపేరు "ప్లాన్‌డ్ పేరెంట్‌హుడ్ ఫెడరేషన్ ఆఫ్ అమెరికా." "అమెరికాలో సంతానోత్పత్తిని సరియైన పద్ధతి నొకదానిని నిర్ణయించుకొని దాని ప్రకారము జరుగునట్లు చేయుటకు ఏర్పడిన సంఘము" అని తెలుగులో ఆపేరుకు అర్థము. ఈసంఘముయొక్క వార్షిక సమావేశము జనవరి నెలఆఖరున జరిగినది. ఆ సమావేశమందు ఉపన్యసించిన శాస్త్రజ్ఞులందరును హద్దుపద్దు మను లేకుండ జనసంఖ్య వృద్ధియగుచో ప్రపంచశాంతి స్థిరముగా నుండజాలదని నొక్కిచెప్పిరి. ఈమాట మంచిమాటయే. ప్రపంచములో హద్దునియమము లేకుండ ప్రజావృద్ధి జరిగినట్లయితే, వృద్ధి ఒకదశకు చేరేవరకు ప్రపంచములో ఉండే జీవనావసర పదార్థములు ఉన్న జనానికందరికిని సరిగా చాలకుండా పోవచ్చును. అప్పుడు గందరగోళములు, అల్లరులు పుట్టగలవు, యుద్ధములు జరుగగలవు, కనీసము రోగాలు, రొప్పుల చేతనైనా శాంతి అనేదిలేకుండాపోగలదు. కాబట్టి ప్రపంచమునందు శాంతి స్థిరముగా ఉండవలెనని కోరునప్పుడు జనసంఖ్య జనుల జీవనావసరముల ప్రమాణముకంటె అమితముగ హెచ్చరాదని ఒప్పుకోవలసినదే.

అయితే దీనినిబట్టి జీవనావసరములను వృద్ధి చేసికొనుటకు అవకాశము సమృద్ధిగా ఉండియు, ఆ జీవనావసరముల సంపద వృద్ధిచేయబడకుండా ఉన్నప్పుడు వృద్ధిఅయినజనసంఖ్యనుచూచి జనసంఖ్య విషయములో మాత్రమే తప్పుపట్టుట న్యాయమైనవాదము కాజాలదు. అటువంటిస్థితిలో జీవితావసరముల సంపదను జనసంఖ్యకు తగినట్లు వృద్ధిచేయండి అనేమాటను చెప్పవచ్చునుకదా! ఈదృష్టితో పైన చెప్పినట్టి సభలో న్యూయార్కు విద్యాపీఠమందు జనసంఖ్యాశాస్త్రాధ్యాపకుడైన డాక్టరు హెన్రి ప్రాట్‌ఫేర్‌చైల్డుగారు ఈ పదిఏండ్లలో భారతదేశ జనసంఖ్యలో ౫కోట్లు హెచ్చినదేయని ప్రకటించిన భయము న్యాయమైనదికాదని చెప్పవలసియున్నది. పదిఏండ్లలో భారతదేశ జనసంఖ్య ఎంత హెచ్చిననేమి, దేశము యొక్క వైశాల్యమును, ప్రతి చదరపుమైలుకు గల జనసమ్మర్దమును గమనించుడు. భారతదేశమందు ఇపుడు ప్రకటించిన క్రొత్త లెక్కల ప్రకారము చదరపుమైలుకు జనసంఖ్య దాదాపు ౨౮౩ లెక్కన తేలును. ఉత్తర ఐర్లాండులో కలుపుకొని బ్రిటను దేశములో చదరపుమైలుకు జనసంఖ్య సుమారు ౫౪౦ అనగా భారతదేశములో ఇంతగా జనసంఖ్య హెచ్చినదనుచున్నను బ్రిటనులో ఉండునంత కంటె ఎక్కువ జనసమ్మర్దముగల స్థితికి భారతదేశమింకను రాలేదు. బ్రిటను జనసంఖ్యనుగురించి లేని భయము భారతదేశ జనసంఖ్యనుగురించి ఎందుకు ఉండవలెను? భారతదేశములో ప్రకృతి సంపదను సరిగా జనులు ఉపయోగించుకొన గలిగినచో దానివల్ల లభించు జీవితావసరం పదార్థసంపద భారతీయులకు సమృద్ధిగాచాలును. భారతదేశీయులు ఇతరులను బిచ్చమెత్తకుండా, దోపిడిచేయకుండా సుఖముగా జీవించుటకు అవసరమైన పదార్థసంపద సమృద్ధిగా లభించుటకు స్వదేశమందు ప్రకృతి దత్తములైన అవకాశములున్నవి. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యము లభించిననాడు ఈ అవకాశములనుండి లాభమును పొందుటకుగల ఆటంకములన్నియు తొలగిపోగలవని భారతదేశ విజ్ఞాననిధులు ధైర్యముతోనే ఉన్నారు. ౧౮౮౦ సం||పు ప్రాంతములో భారతప్రభుత్వప్రజానా సంఘము(ఇండియన్ ఫిస్కల్ కమిషన్) తెలిపినట్లు, ఇప్పటికిని భారతదేశమందు అధికజనసంఖ్య యను దోషములేదు. ఉన్నదోషమేమనగా, దేశమునందు ప్రకృతి దత్తములైయున్న సంపదలనుండి జనసంఖ్యకంతటికిని సుజీవనమునకు చాలినంత సౌకర్యములను పొందగలుగుటకు అవసరమైన సంపూర్ణస్వాతంత్ర్యములేకపోవుటయే.

పాశ్చాత్యదేశములో ప్రకృతిసంపదయనుగనిని ఇంతవరకు మానవునికి తెలిసిన విజ్ఞానబలముచే అధికముగా త్రవ్వుకొన్నారు. ఇంకను త్రవ్వినచో వారలకు దొరికేది పూర్వముకంటె తక్కువ తక్కువ యగుచుండగలదను భయముతో ఆ దేశములలో జనసంఖ్యాభివృద్ధి సమస్యనుగురించి చర్చలు హెచ్చినవి. భారతదేశ మింకను ఆస్థితికి రాలేదు.

ఇంతకును ఈసారిభారతదేశమందు జనపరిగణనములో సరియైనలెక్కలు తేలలేదను ఆక్షేపణను భారతీయులు ఎఱుగుదురు. ఈసంగతిని పైనచెప్పిన న్యూయార్కు ప్రొఫెసరుగారు ఎఱుగకుండవచ్చును. కొన్నికొన్ని మతములవారలు రాజకీయలాభములకై తమమతజన సంఖ్యను నిజముగా ఉన్నంతకంటె ఎక్కువగా తేలునట్లుచేయ ప్రయత్నించిరని ఆక్షేపణలు దేశములో ఉండనేఉన్నవి. ఈగోల బెంగాలురాష్ట్రమందు చాల ఎక్కువగా కనిపించినది. ఈఆక్షేపణతో ౧౯౩౦ సంవత్సరపు జనపరిగణనము కాంగ్రెసు ప్రచారముచేసిన బహిష్కారము వలన సరిగా సాగలేదని ప్రభుత్వనివేదికయందే ఒప్పుకొనబడిన సంగతిని చేర్చిచూడుడు. అప్పుడు భారతదేశజనసంఖ్య అధికారులచే ప్రకటించబడిన దానికంటె తక్కువగా ఉండునట్లు తేలగలదు కనుక న్యూయార్కు ప్రొఫెసరుగారు వెల్లడించిన భయము అనవసరము.

"సుబే కృష్ణ" పత్రికలో మహువ నిజాం ప్రభువుగారి ఒక సందేశమునందు స్థానికపత్రికల సంపాదకులు భిన్నమతస్థుల మతములకు ద్వేషము కలిగించెడి వ్రాతలను వ్రాయవలదని కోరబడినారు ఇప్పుడు యుద్ధమువల్ల అసాధారణ పరిస్థితులేర్పడియున్నవి కనుక ఏతెగవారుగాని హద్దుమీరి పరమతములను ద్వేషించగలచో, అట్టివారలచర్యలను నిరోధించుటకై ప్రభుత్వమువారు కఠినముగ వర్తించవలసి వచ్చునని శ్రీ ప్రభువుగారు హెచ్చరిక చేసినారు.

రాజాజీగారి కార్యక్రమము

హైదరాబాదు (దక్కను) నగరమందు జరిగిన జనవరి ౨౭వతేదీన జరిగిన ఉస్మానియా విద్యాపీఠ స్నాతకోత్సవమునందు పట్టభద్రులకు ఉపన్యసించుటకై ఆహ్వానించబడి వచ్చిన శ్రీమాన్ శ్రీరాజ గోపాలచారిగారికి ఆ విద్యాపీఠమువారు ఆదేశము యనున డాక్టర్ బిరుదమునిచ్చిరి.

మరునాడు ఉదయము హిమ్మత్‌గంజులో హైదరాబాదు ఖాదీప్రచారక సంఘముయొక్క కార్యాలయమందు ఆచార్యగారు ఉపన్యసించుచు హైదరాబాదీయులందరును దీక్షగా చరఖాను త్రిప్పుచుండవలెనని చెప్పిరి.

తర్వాత ఆచారిగారు "యంగ్ మెన్స్ ఇంప్రూవ్‌మెంటు సొసైటీ"యొక్క కార్యాలయానికిపోయి సన్మానమునుపొందిరి. తర్వాత రాజాజీ మెడికల్ కాలేజి, సిటీకాలేజి, ఇంజనీరింగుకాలేజీ మున్నగు విద్యాసంస్థలకుపోయి విద్యార్థులకు రాజకీయ ఉద్యమాలలో చేరరాదని సలహానిచ్చిరి.

జనవరి ౨౮వతేది సాయంకాలము రాజాజీగారు సికింద్రాబాదు వై.యం.సి.ఏ భవనమందు దాక్షిణాత్య భారతీయ సంఘముయొక్క సన్మానమును పొంది ఉపన్యసించుచు దక్షిణాత్యులు హైదరాబాదు రాజకీయములలో వివాదములయందు దిగరాదనియు, ఉర్దుభాష నేర్చుకొని స్థానికులతో మైత్రికలిగి యుండవలెననియు, ఉర్దు—హిందీ వివాదములో దిగరాదనియు; భారతదేశానికంతటికిని హిందూస్తాని పరస్పర సంయోగభాషగా నుండగల కాలము రాగలదనియు చెప్పిరి.

జనవరి ౨౯వతేది సాయంకాలము సికింద్రాబాదులో వెస్లీయన్ల 'ఇంటర్నేషనల్ ఆర్డర్ ఆఫ్ గుడ్ టెంప్లర్స్' అను సంస్థయొక్క సన్మానమును పొంది ఉపన్యసించుచు రాజాజీగారు మొదట హిందూముసల్మానుల మైత్రి కల్పిచ్చి తర్వాత బ్రిటనుతో మైత్రిని సాధించవలెననియు, గుడ్ టెంప్లరులు రాజకీయాలలో దిగరాదనియు భారతదేశంలో ఎక్కడగాని త్రాగుడులేకుండ చేయవలెననియు చెప్పిరి.

జనవరి ౩౦వతేది ఉదయం రాజాజీగారు మదరాసుకు తిరిగిపోయిరి.

...

కాన్పూరులో డాక్టర్ బి.ఆర్. అంబేద్కరుగారిచే ప్రారంభోత్సవము జరుపబడు అఖిలభారతదేశపు షెడ్యూలు తెగల ఫెడరేషను సమావేశమునకు పోవుటకై హైదరాబాదు సంస్థానపు షెడ్యూలు తెగల ఫెడరేషను అధ్యక్షుడగు జె. హెచ్. సుబ్బయ్యగారు జనవరి ౨౭వతేదీన హైదరాబాదు నగరమును వీడినారు.

...

బెంగాలు దినోత్సవ సందర్భమున హైదరాబాదు నగరంలో సుల్తాన్‌బజారులో హిమ్మత్‌గంజ్ నందు జనవరి ౨౬వతేదీన పెద్దసభజరిగినది. శ్రీయుత రావినారాయణరెడ్డిగారు అధ్యక్షతవహించిరి. అధ్యక్షులవారు తమ ఉపన్యాసంలో బెంగాలులో రాజకీయపక్షాల విభేదములుండుటవల్ల అహారసమస్య తీర్చలేకపోయిరని చెప్పిరి. హైదరాబాదులో ఆంధ్ర మహాసభ, కర్ణాటక మహాసభలు ఈసమస్య తీరుటకై ఏకమగుచున్నవని తర్వాత ఉపన్యసించినవారు, డి. దేశపాండే గారు చెప్పిరి ఇప్పుడు ఇత్తెహాదుల్ ముసల్మీన్ సంస్థ, కార్మికుల సంఘము మున్నగుసంస్థల సహకారముకూడ అడుగబడుచున్నదని వారుచెప్పిరి.

...

౧౯౪౪ జనవరి ౩౧నుండి మరొక ఏడు బరారు ఏజంటుగా నవాబుమిర్జాయార్ జంగుబహద్దరుగారు పనిచేయునట్లు మహువ ప్రభువుగారు ఫర్మాను ప్రసాదించినారు.

...

ఎవరుగాని ధాన్యములను దాచుకొనకుండ ప్రచారముచేయుటకును, ప్రజలకు దేశమునిండుగను ఆహారసమస్యను గురించి తెలుపుటకు కార్మికుల సంఘమువారు ఇతరసంస్థలతో కలిసి పనిచేయుటకు ఒక కార్యక్రమమును ఏర్పాటు చేసికొనినారు దీని ననుసరించి సుల్తానుబజారు ప్రదేశములో అప్పుడే పని ప్రారంభించినారు.

సికింద్రాబాదులో జనవరి ౨౭వతేదీన ఆహార పదార్థాల సరఫరా అధికారి ఆర్ మోహన్‌లాల్ అండ్ కంపెనీవారి గోదాములో ౧౦౦ బియ్యపు సంచులను కనిపెట్టి ఆగోదామును ముద్రవేసినారు అక్కడి సరకును జప్తుచేసినారు.

హైదరాబాదు రక్షణ నిబంధనలలో ౧౯౪౪ వ నియమమునకు తర్వాత ౭౧-ఏ అనే ఒక కొత్త నియమము క్రొత్తగా చేర్చబడినది దీనివల్ల మహువ నిజాం ప్రభుత్వపు ప్రధానమంత్రిగారిని యుద్ధమును సరిగా సాగించుటకుగాని జనుల జీవనావసరములైన పదార్థముల సరఫరాను సరిగా ఉంచుటకుగాని అవసరమనితోచినచో ఏ కాలములోగాని దీపాల ఏర్పాట్లు ఫలానా ప్రకారము ఉండవలెనని ఆజ్ఞ చేయవచ్చును. ఇట్టి ఆజ్ఞను అతిక్రమించినవారికి ఒక సంవత్సరమువరకు ఖైదుగాని, లేక జుర్మానాగాని, లేక రెండునున్ను విధించబడవచ్చును.

Letters

టెక్స్టయిల్ బోర్డువారికి విన్నపము

బోర్డు యుద్ధపరిస్థితుల మూలంగా అవసరం వున్నా లేకపోయినా ఇండియా మొత్తంలో పుట్టబడినది ౧౯౪౩ఆగస్టునకు పూర్వంతయారుకాబడిన మిల్లుగుడ్డలన్నింటినీ డిసెంబర్ ౩౧వతేదీవరకు అమ్మకంచేయవలెనని గవర్నమెంటువారు శాసించియున్నారు ఏపరిస్థితులలోనూ ప్రజలకు చౌకధరతో బట్టలను సప్లయిచేయుటకొరకే యీబోర్డు నిర్మింపబడినది. అనుభవజ్ఞులగు వారిని ఉద్యోగములలోనియమించి ప్రజలకుసహాకారంచేయుటమే ప్రధానాశయముగా పెట్టుకొని యీబోర్డు వ్యవహరించవలయును వర్తకుల కోర్కెపైన నిజాం గవర్నమెంటు (యెండాకాలములో అమ్మకమగునవి) చేతి అడ్డ(ంగ)కములకు కొంతవ్యవధి యిచ్చియున్నారు. అనుభవం సరిగాలేని (క్రొత్తగాప్రవేశించిన ఉద్యోగులు) ఇన్స్పెక్టర్లు గవర్నమెంటు వారిప్రకటనలను సరిగా అర్థంచేసుకోక కొన్ని కొన్ని తాలూకాలలో మునుగుడ్డలను, మిల్లుచీట్లను కూడా వదలిపెట్టి మిగిలినఏగ్రద్దరకములలో సీలు చేసివెళ్లినారు. అయితే వర్తకులుకూడా గవర్నమెంటువారి ప్రకటనలను సరిగా అర్థంచేసుకొని ఏబట్టను గవర్నమెంటువారు వ్యవధియిచ్చి వారో దానికే అమ్మినట్లయితే కేసులుకేసులు లేకుండా డబ్బు ఖర్చుకాకుండాపోతుంది యీ బట్టను టెక్స్టైల్ ఇన్స్పెక్టర్ సీలు వేసుకొను అమ్మకుండే తప్పు లేదనిభావించి అమ్మినట్లయితే తరువాత పట్టుబడి వందలు, వేలు. నష్టపడతారు, యీ బోర్డువారిని ప్రజలమేలును దృష్టిలో పెట్టుకొని వర్తకుల అన్యాయములను మధ్యవర్తులవారిని ఇక స్పెక్టర్లనుగానియమించి, ప్రజానాయకుల సహకారంతో అరికట్టగలందులకు కోరుచున్నాము

మిల్లులలో తయారుకాబడిన బట్టలకు మిల్లు కేటుపైన నూటికి ౫వంతు లాభముతో బట్టను కట్టుకొనువానికి లభింపవలయును కాని హొలుసేల్ (సికింద్రాబాదు-వరంగల్) వర్తకులు నూటికి ౧౦, ౧౨వంతులాభముతో విక్రయించుచున్నారు. ఇదివాలా అన్యాయం చిల్లర వర్తకునకు విధిగా ౧౨౨|| మిగిలినక్షేమంతయు హోలుసేల్ వర్తకుల ఆ సదభిక్షీ అంగీకరించకపోతే సిండికేట్ ద్వారా గవర్నమెంటువారే అమ్మక చేయించడం మంచిదని భావిస్తాను

ఒకవర్తకుడు

సికింద్రాబాదు ఆయుర్వేద ధర్మ వైద్యశాల

సికింద్రాబాదు కండరిగూడెంలో స్థాపితమైన "శ్రీఆయుర్వేదధర్మ వైద్యశాల"యందు డిసెంబర్ ౧౯౪౩వ మాసమున చికిత్సగావించబడిన రోగిసంఖ్య ౯౧౩౩ అందులో పురుషులు, ౧౨౩౬ స్త్రీలు, మరియు ౧౯౦౨ శిశువులు.

ధాన్య గ్రహణపు కాటావద్ద వివాదము

తహసీల్దారుగారి న్యాయప్రసాదము

(ఒ.వి.) తీదేడు, ౨౦-౮-౧౩౫౩ ఫ.

ఈతీదేడు గ్రామము దేవరకొండ తాలూకాలో చేరినది తేది ౧౭-౮ ౧౩౫౩న ఈ గ్రామమునుండి సర్కారిరసుమ ఆహరాంప్రకారం రైతులవద్దనుండి తీసుకున్నగల్లాను దేవరకొండకు తీసుకొనిపోయిరి. అందులోకొన్ని బియ్యపుబండ్లుకూడ వుండెను. మిగతబండ్లలో సజ్జలు, తమిదెలు, వడ్లువుండెను కాటాకొరకు రెండురోజులుపెట్టిరి. తుదకు కాటావేసుకొను స్టోరుకీపరుకనుమానుకు ధాన్యం కాటావేసికొనుమిత్తగ్గగ కపుచేరేరి ౧౦-౮-౧౩౫౩ సాయంత్రం ౧౦ బండ్లకు కాటావేసుకొను పనిఆరంభించిరి మొదలుసజ్జలు, తమిదెలు, వడ్లు, కాటావేసుకొను గల్లాభర్తిపున్నగోదాములో నింపుకొనిరి, పైనవుదహరించినగల్లాలో కొంతతక్కువ ఆయివుండెను. కాని అతక్కువరైతులు తరుగుఅని కలదిరి. పిదప బియ్యపుబండ్లు కాటావేసిరి, మొత్తమురెండుగుల అట్లుంచేర్లబియ్యాన్ని ౩|| శేర్లతక్కువాయెను. దీనిఅనుమానముప్రకారం మరియు వారిబియ్యము ఇతరదేశబియ్యములో కలపకపోయినందువల్ల తిరుగతోంచుట సంభవమనిగాదని, తహశీల్‌దారుగారిని ప్రార్థించగా మరల తిరుగ ఆ బియ్యమును, సరిగా కాటావేయించిరి. బియ్యమేమియుతక్కువ కాలేదు. ఇందుపైసజ్జలు వడ్లు, తమిదెలలోవచ్చినతక్కువనుకూడ తరుగులుకాదనియు జోకటలో తప్పునయిరోలు యాదాదరి. బియ్యంయొక్క విధముగానేమిక్కనవోనట్లు వందునామాకూడ తహశీల్‌దారుగారి అనుమతింపబడినది

ఈసంగతి కండ్లారచూచిన ఇతరగ్రామముల ప్రజలుకూడ తమగింజలలో ఇట్టిదేఅన్యాయము జరిగినదనియు, తమగింజలు తేమచేసిగా పోయుని తూకపువ తాటుల్లుఅన్యాయమును సరివరప సహించక పోతిమనియు తహశీల్‌దారుగారివద్ద మొత్తుకొనిరి. పిదప తహశీల్‌దారుగారు మొత్తుకొన్నగ్రామస్తులనుండి తిరుగ ఆగల్లా మొత్తంలో ౧౨ యిపుల అగు ఆమాలిభర్పులు చారుఖారించేలాగున వారితో యుపరాయునాను తీసుకొని, మొత్తం ౧౦ ధాన్యపుకొట్టుడీ తాళాలకుచీటీలు అంటించుచేసిరి. ఈ ఫలితమింకను తెలియదు.

హు. వ. బిరారు యువరాణిగారి ఆహార సహాయ నిధి

ఆహారసహాయనిధి పైనిధికి ధనమును ఆర్జించుటకు ౧౯౪౪ ఫిబ్రవరి ౧౪వ తేదీన జరుపవలసియున్న పెద్దలాటరీ ఇపుడు ౨౦వ తేదీన జరుపబడును.

అమెరికను ప్రొఫెసరుకు ఇండియా జనసంఖ్య బూచి

అమెరికాలో సంతానమును ఒకసరియైన పథకముప్రకారము కనబడునట్లు చేయుటకై ఏర్పడిన సంఘమగు 'ప్లాన్డ్ పేరెంట్‌హుడు ఫెడరేషన్ ఆఫ్ అమెరికా' యొక్క వార్షిక సమావేశము న్యూయార్కు నగరములో జనవరి నెలలో జరిగినప్పుడు ఉపన్యాసకులు జనసంఖ్య హద్దులేకుండ వృద్ధియగుటవల్ల ప్రపంచమందు స్థిరమైన శాంతికి భంగము కలుగునని నొక్కి చెప్పిరి.

న్యూయార్కు విద్యాపీఠమందు జనసంఖ్య శాస్త్రమునకు ప్రొఫెసర్ అగు డాక్టర్ హెన్రి ప్రాట్ ఫేర్‌చైల్డు గారు పదిఏండ్లలో భారతదేశ జనసంఖ్య 5కోట్లు హెచ్చినదనియు, ఎంత ప్రకృతిసిద్ధపడ యుండినను, ఎంతగొప్ప వృద్ధినిపొందిన దేశమైనను ఇంతజనవృద్ధి కలిగినపుడు యుద్ధమువంటిపెద్ద విపత్తువచ్చినదో మిక్కిలి బాధ ననుభవించకుండ తప్పించుకొనజాలదనియు చెప్పిరి.

ఉపన్యాసకులందరికిని జనసంఖ్యాభివృద్ధి, అందులోనుని శేషముగా ఆసియా ఖండపు తూర్పువైపున నుండుదేశములలో జనసంఖ్యాభివృద్ధి యుద్ధానంతరము ప్రపంచమును దయ్యమువలె వేధించగలదను భయమును తెలిబుచ్చిరి.

వాడండి

"సింప్లెక్సు" వస్తువులు "చార్‌మినార్" బ్రాండు

అన్నిచోట్ల అమ్మబడును—
జేనిన్ డి.బి. లిన్సీడ్ ఆయిల్, పెయింట్ పాలిష్ పెయింట్లు, వార్నిష్, ఫినైల్ టర్పన్ టైన్ మొదలగునవి

హోల్ ఏజంటు—
నేషనల్ ట్రేడింగ్ ఏజన్సీస్
61 జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు
ఫోను నెం. 1527

B N Publicity

మినర్వా మూవీటోన్ వారి చారిత్రిక చిత్రము

పుకార్

యందు పాల్గొన్న నటీనటులచేత నే పాడబడిన పాటలు మాటలు పూర్తిగా గ్రామఫోను రికార్డులలో వినండి. ఇట్టి తీయటికిదే మొదటపర్యాయము గనుక త్వరగా తమసెట్టును తెప్పించుకొనండి.

ప్రొప్రయిటర్లు: బి.జి. చిమల్గి
కింగ్‌కోటీ మహబూబు చౌరస్తా
ఆబిడ్‌రోడ్డు-హైద్రాబాదు
శాఖలు: కేసరిబిల్డింగ్ నిజాం సాహీరోడ్ మరియు చౌరస్తా గౌలిగూడ

రఘునాద్‌మల్ బ్యాంకర్

ఆబిడ్‌రోడ్డు హైద్రాబాదు దక్కన్
అన్ని రకముల బ్యాంకు వ్యవహారములు సరసమగు పద్ధతులలో జరుపబడును.
శాఖలు:—
జేమ్సుస్ట్రీటు సికింద్రాబాదు.
శాలిబండ హైద్రాబాదు దక్కన్

మలేరియా జ్వరమునకు నమ్మకమైన ఉత్తమ ఔషధము

ఆల్ స్టోవిల్సు

(సప్తపర్ణవటి)

అన్ని రకముల మలేరియాకు, దాని తరువాత కల్గు దుర్గుణములకు, విడిచి విడిచి వచ్చు జ్వరములకు, విడువకుండా వచ్చు జ్వరములకు, సాటిలేని మందు దీనిలో సప్తపర్ణములు, నేలవేము, ముషిణిపట్ట మొదలగు ఘనఓషధులు కలిసి యున్నవి.

వెల: 42 మాత్రలుగల ఒక సీసా రు. 0-9-0
వైద్యులకు, డాక్టర్లకు మాత్రము 10తులుము(450)రు. 3-8-0

ఉంఝా ఫార్మసి

గాంధిరోడ్, అహమదాబాద్, బొంబాయి, 2,
ఫూనాసిటీ మరియు ఉంఝా
డి. ప్రాణజీవన్ వ్యాస్ అండుకో, సికింద్రాబాద్
నిజామాబాదు, వరంగలు

స్వర్ణమాలినీ వసంతరసము.

జీర్ణజ్వరము, కఫజ్వరము, క్షయ, కఫముతో రక్తము పడుట, గర్భిణులకు కలుగుజ్వరము, కేకము, దగ్గు, ఆయాసము, గుండెదరువు వీనినితగ్గించి, గర్భస్థశిశువును పోషించును.

వెల: సరిపడు 1 తులం మందు రూ 12 0 0

ప్రధానకార్యస్థానము— చరకాశ్రమము 95, అగ్రహారం - గుంటూరు

వరంగల్ జిల్లా ఏజంట్లు:—
సుభాను పేపర్ వర్క్సు; రాపన్నపేట, వరంగల్

బ్రాంచి.. 4059 మూసాభాక్ బజారు సికింద్రాబాదు

గొప్ప తగ్గింపు.

కొద్ది నిలువ మరియు కొద్దిరోజులే యున్నవి

ఇంగ్లీషు	బ్రింకోక్ లాక్	36" రు 2/	గజము నిర్ణయము ధర
,,	,, కాంబ్రిక్సు	36" రు 2/4 ,,	,,
,,	,, హేర్‌కార్డ్సు	36" రు. 3/8 ,,	,,
,,	,, ఆర్గండై	36" రు 4/10 ,,	,,
,,	,, వాయిల్	44" రు. 2/- ,,	,,

మొత్తం ప్రింటుచేయబడిన జార్జెట్ చీరెలు
6 గజములు....... .... రు. 16-12-0 ప్రతిచీర నిర్ణయము ధర
మరియు ఇతరఅన్నివస్త్రములపైన కూడా రూపాయికి 12½అణా తగ్గింపు చేయనైనది.

తొందరగా కొని లాభము పొందండి

కేవల్‌రామ్సు

డి వైట్‌షాప్
కింగ్సు వే,
సికింద్రాబాదు-దక్కన్

Khan and Sons

భీతికొల్పుజబ్బును నిర్మూలముచేయుటకు

మలేరియా జాండు

మలేరియామిక్చర్

ట్రేడుమార్కు

ఉపయోగించుడు

దీనిని వాడుటచే శీఘ్రకాలములో ఈవ్యాధి సమూలముగా నివారణయగును

జాండు ఫార్మసి వర్క్సు లిమిటెడు - బొంబాయి

నైజాంరాష్ట్రపు ఏజంట్లు
డి. జె. పారిఖ్ అండుకో —సికింద్రాబాదు (దక్కన్)

ది హైదరాబాదు కోఆపరేటివ్ డొమినియన్ బ్యాంకు, లిమిటెడ్

[మ. ఘ. వ నిజాంరాష్ట్రమునకు ఉత్తమమైన బ్యాంకి]

టెలిఫోను నం. 2610 కార్యాలయము

త్రూప్ బజారు, షాహ్‌రాహ్ ఉస్మానీ, హైద్రాబాదు-దక్కన్

అధికారమూలధనము	. . . . .	రు. 10,00,000
జారీచేయబడిన మూలధనము	.. ..	రు. 5,75,000
చెల్లించబడినమూలధనము	. .	రు. 5,60,750
నిలవనిధి యు యితరనిధులు	. ...	రు. 10,92,903

వ్యవహారము.

మ.ఘ.వ నిజాం ప్రభుత్వప్ర1323ఫసలీ యొక్క 2 శాసనముక్రింద రిజిస్టరు చేయబడిన కోఆపరేటివ్ సంఘములు మరియు సెంట్రల్ బ్యాంకుల సెట్టుబడి సెట్టుటయే ఈబ్యాంకుయొక్క ముఖ్యఉద్దేశము.

1 ఫర్వర్ది 1353ఫ (3ఫిబ్రవరి 1944) నుండి ఈబ్యాంకువారు బి జి. కరెంట్ఖాతాలు తెరిచెదరు మరియు మాంకము వ్యవహారముకూడా నడపెదరు.

అన్ని విధముల బ్యాంకింగు వ్యవహారము జరుగును.

ఇతర వివరములు ఈ క్రిందివారిదగ్గర దొరకును వ్యవహారపు సమయము ప11 నుండి సా3వరకు

కె. యల్ వి. అయ్యర్, మేనేజరు

Khan and sons.

క్రిష్ణానిషాత్ హేర్ ఆయిల్

రిజిస్టరు నెం. ...

ఈ తైలము నుపయోగించిన మెదడునకు పుష్టి, కండ్లకు చలువ కలిగించి, నిద్రలేమి, వెంట్రుకలురాలుట, ఇంద్రలుప్త [అనగా బట్టతల] మొదలగు దుర్గుణములను పోగొట్టి వెంట్రుకలు మృదువుగను గుబ్బగను ఆకర్షణీయముగా పెరుగుటకుపకరించును.] ఈ తైలము ప్రత్యేకముగా బట్టతలవున్నవారు కూడా వాడినపక్షమున ఒకనెలలోపల వెంట్రుకలు ఆకర్షణీయముగావచ్చును. ఈ తైల లేపనమున వయసుమించిన వారుకూడ నవయవ్వనులవలె కనుపింతురు. వెల సీసా 1కి రు. 1-8-0

క్రిష్ణా అండ్ బ్రదర్సు ఈసామీయాబజారు, హైద్రాబాదు-దక్కన్.

అమ్మకమునకు సిద్ధము

హైద్రాబాదు 'స్టేట్ డైరీ' 1944 1353-54

సమస్త వర్తకులకు, ఆఫీసర్లకు, వకీళ్ళకు, ప్రయాణీకులకు పూర్తిగా ఉపయోగపడునది. నేటివరకున్న విషయములు చక్కగా తెలియబర్చగలదు. ప్రఖ్యాతిచెందినది. పుటలు580 సైజు 6×4 యించులు అందమైన బైండు. ఖరీదు రూ. 2-0 0

శ్రీరామ బుక్కుడిపో మార్కెటువీధి, సికింద్రాబాదు-దక్కన్

హానిగలించు ఔషధాలనుండి జాగ్రత్త!

నిరపాయకరమై ప్రకృతిసిద్ధమైన "సెక్సోసేనా" ఉపయోగించండి. దీనిని పైపూతగా ఉపయోగించినయెడల అన్నివయస్సులవారికి పుంస్త్వమును కలిగించి వివాహిత జీవితమును సార్థకముచేయును. ముసలివారలనుయువకులు గాచేయును.

నెం. 1బుడ్డి రు 3-3-0 స్పెషల్ బుడ్డి రు 5-0-0 వలయువారు

కథియవార్ స్టోర్సు

సుల్తాన్ బజార్ హైద్రాబాదు, & జేమ్సుస్ట్రీట్ సికింద్రాబాద్. మరియు మొండా రోడ్, ...

సరస్వతీ పాకెట్ డిక్షనరీ

బజారులోనున్న ఈమాదిరి నిఘంటువులలో శ్రేష్ఠమైనది. సుమారు 17,000 ఇంగ్లీషు మాటలకు తెలుగర్థములు వివరముగా వ్రాయబడినవి. ఇది కేవలమువారికి సాధారణముగా పెద్దనిఘంటువుల అక్కర ఉండదు. హైస్కూలులో చదువు బాలబాలికలకు, ప్రయివేటుగా ఇంగ్లీషు నేర్చుకొనువారికి, ట్యూటర్లకు, మిగుల ఉపయోగకరము. పాకెట్టుసైజు, రేకులపైన. 665 పేజీలు, గిల్టుకాలికో. వెల రు 1-8-0

దొరకును — ...

పేజీలు 1168

వస్తుగుణప్రకాశిక

వెల 5-0-0

ఆయుర్వేదశాస్త్రము, సిద్ధవైద్య వీటిననుసరించి ... సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో ... వాటి ఉత్పత్తిస్వరూపములు, ... సవివరముగా ... వెల రు. 5-0-0 ...

వీర్యస్తంభన రసాయనము

5 గంటలు వీర్యము ఆపును.

... పూర్వమువలె కామభోగమనుభవించుటకు ... 30 సంవత్సరములనుండి ... 3 పూటలలో ... 40 దినముల ... రు. 0-12-0 ...

డాక్టరురత్నం అండుసన్సు మెడికల్ హాల్ 252- మలకపేట ద. హైద్రాబాదు

చందా వివరాలు
సంవత్సరము చందా 6 హాలీ రూపాయలు
ఆరుమాసములకు " 3-00-0 "
బ్రిటిషిండియాలో సంవత్సరానికి కల్దారు
విడి ప్రతిక 0-1-9
పాత ప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

Published on every Monday and Thursday· Hyderabad· Dn·

The only Popular Paper that reaches the masses in the Dominions

BEST MEDIUM — FOR — ADVERTISEMENT

Vol. 18 — No 74

3—2—1944

ఇండియా స్వాతంత్ర సమస్య యెడ బ్రిటిషుజనుల అశ్రద్ధ

ఇండియాస్వాతంత్ర్యమును గూర్చి బ్రిటిషువారికి శ్రద్ధగానిలేదని తెలిసికొనుటకు నిన్న మొన్న ఒకనిదర్శనము చెప్పబడెను. జనవరి 26వ తేదీన భారతదేశమందు స్వాతంత్ర్యదినోత్సవమునకు జనవరి ... జరిగియుండెనుగదా! ఈ ఉత్సవమును లండనునగరములో 'ఇండియాలీగ్' అనుసంస్థయు, 'కాంగ్రెసువారలసమితి' అను సంస్థయు జరుపుటకు రెండుసభలను రెండువేలమందిజనులు కూర్చుండుటకు చోటుగలభవనములలో ఏర్పాటుచేసిరి గాని, 300మందియే సభలకువచ్చిరి.

సరోజినిదేవికి సర్వతో వాగ్బంధనము

లాహోరులో అస్వస్థురాలైయున్న తనసోదరిని చూచుటకై పోయిన శ్రీమతిసరోజినీనాయుడుగారు స్టేషనులో దిగగానే పంజాబు ప్రభుత్వాధికారులు ఆమె ఎక్కడగాని ఉపన్యసించరాదనియు ఊరేగింపులలో పాల్గొనరాదనియు, పత్రికలవారలకు ఏవిధమైనసకటనార్తను పంపరాదనియు ఆజ్ఞనిచ్చియుండిరిగదా! ఈనిషేధములనే ఆమెకు భారతదేశమంతటను వర్తించు ఆజ్ఞనుమరొకదానిని ఇండియాప్రభుత్వమువారు పంపించినారని చెప్పబడు జనవరి 31వ తేదీన అంద జేసినారు శ్రీమతి సరోజిని జనవరి 31వ తేదీన లాహోరునుండి ఢిల్లీకిరైలుబండిలో పోయినది. ఆమె కలకత్తాకుపోయి అక్కడ తనవ్యాధితులగు పిల్లలపోషణ జరుపు విధమును చూచి తిరిగి బొంబాయికిపోగలరు.

యుద్ధనిధి వసూలును ఆటంకపరచిన వారిగతి

హైదరాబాదు (సింధు) జనవరి 30 రు ఘోషిఖాన్ అను నతడు యుద్ధనిధి వసూళ్ళకు అడ్డుతగిలెనను నేరమునకై భారతదేశరక్షణ నిబంధనలననుసరించి అరెస్టుచేయబడినాడు.

బట్టలరంగులఅమ్మకమునకు లైసెన్సు పద్ధతి

హైదరాబాదు (దక్కన్) నగరములో బట్టలకు రంగులను వేయువారలను, అద్దకమువేయువారలను నిజాంప్రభుత్వపు డిప్యూటీ కంట్రోలరు గారివద్దకు పోయి తమకురంగులును రసాయనద్రవ్యములను కంట్రోలు ధరలకు చాలినంత దొరకుటలేదని మొఱపెట్టుకొనిరి. ఆ అధికారిగారు 'హైదరాబాదు, సికింద్రాబాదులరంగుల రసాయనద్రవ్యముల వర్తకుల సంఘమువారికి సరఫరా భారము నప్పగించిరి.

తర్వాతఆసంఘముయొక్కసభ్యులు ఆఅధికారిగారినికలిసికొన్నప్పుడు ఆఅధికారిగారు బట్టలరంగులను, రసాయన ద్రవ్యముల అమ్మకమునకు లైసెన్సుపద్ధతిని పెట్టుటకై ఒక శాసనము చేయబడునని తెలిపిరి. ఈశాసనము ఫిబ్రవరినెల మధ్యలో గా అమలులోనికి రాగలదనిరి. ఈశాసనము ప్రకారము కంట్రోలరుగారి అనుమతి లేకుండా ఏవరికిరంగులనుగాని, రసాయనద్రవ్యములనుగాని ఇకఅమ్మవలసినదని ఏరంగువర్తకునికిగాని ఆజ్ఞ చేయవచ్చును. మరియు ఏరంగులవర్తకుడుగాని ఎంతవ్యాపారము చేసెనో కంట్రోలరుగారు కోరినప్పుడు తెలుపవలసియుండును. మరియుకమిషనరుపంపినవ్యక్తి గాని ఉండే లెక్కల పుస్తకములను పరీక్షించుటకును, అతనికిసంబంధించిన ఏభవనములోనైనను గానిపోయి తనఖీచేయుటకును అధికారముగలిగియుండును. సికింద్రాబాదులో కూడ ఇట్టిశాసనము చేయబడగలదు శాసనము చేయబడగానే ప్రతిరంగుల వర్తకుడును లైసెన్సును పొందవలసియుండును.

ఇండియా గవర్నరు జనరలుఅయిన లార్డ్ వేవెల్ గారిపత్ని శ్రీమతి వేవెల్ గారి ఆజ్ఞప్రకారము జనవరి 26వ తేదీన సికింద్రాబాదులో రెడ్‌క్రాస్ సంఘము వారు ఒకఊరేగింపును జరిపిరి. అసేంబ్లీనుండి జాగరు రెడ్‌క్రాస్‌నిధికి ధనమునుసంపాదించుటకై జనవరి 26వ తేదీనుండి ప్రారంభించబడిన ప్రచారము ఫిబ్రవరి 5వ తేదీవరకు సాగగలదనుచున్నారు ఈరెడ్‌క్రాస్‌వారములో 10000 డాలరు అమ్మించదలచినారు ఇంకనుఆటలపోటీలను, కుస్తీపోటీని, నాట్యములను, ఒక లాటరీనికూడ ఏర్పాటు చేసి రెడ్‌క్రాస్‌నిధికి ధనమును వసూలు చేయుచున్నారు సివిలు మొదలగువారు, నలుగురుచేసువోట్లను పొందిపెట్టె అకోపోయి విరాళములు వసూలుచేయుచున్నారు

Printed and Published by ... Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B.A. B.L